ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.01.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సాంకేతిక పరిశోధనలు, ఆవిష్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
2. రైతు ఉత్పత్తిదారుల సంఘాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు.
3. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.
4. పోలీసులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దటంలో రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారులు నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ సేవల్ని వినియోగించుకుంటామని DGP డాక్టర్ జితేందర్ చెప్పారు.

-------------------------------

**సంగారెడ్డి ఐఐటీ-విక్రమార్క**

విశ్వవిద్యాలయ పరిశోదన కేంద్రాల్లో సాంకేతిక పరిశోధనలు, ఆవిష్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి

విక్రమార్క అన్నారు. ఆవిష్కరణల ప్రోత్సాహానికి, సుస్థిరతకు నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. సంగారెడ్డి సమీపంలోని హైదరాబాద్ ఐఐటీలో రెండు రోజుల పాటు జరిగే భారత్- ఆస్ట్రేలియా మధ్య ఖనిజాల వెలికితీత, పరిశోధనల కార్యక్షేత్రాన్ని భట్టి విక్రమార్క ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు చిరునామా ఐఐటి హైదరాబాద్ అన్నారు. తెలంగాణలో క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్ధవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులు అవసరమని గుర్తించామని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం స్వచ్ఛ, హరిత ఇందన విధానం పరిశోధన, వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 2030 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల హరిత విద్యుత్తును ఉత్పత్తి చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి, కేంద్ర ఖనిజ వనరుల శాఖ అధికారి బలరాం నాయక్, పలువురు శాస్త్రవేత్తలు, ఆస్ట్రేలియాకు చెందిన మోనష్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

**(SANGAREDDY PTC )**

------------------------------

**గ్రీన్ ఎనర్జీ:**

రాష్ట్రం వచ్చే ఐదేళ్ళలో 20 వేల మెగావాట్ల హరిత ఇంధన నిల్వ సామర్ధ్యాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ లోని HICC లో

ఏర్పాటైన రాష్ట్ర స్వచ్ఛ- హరిత ఇంధన విధాన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. హరిత ఇంధనంలో రాష్ట్రం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగాలన్న లక్ష్యం తో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఇంధన శాఖ కారదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పలువురు ఉన్నతాధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

**(MSL)**

------------------------

**Oil Seeds:**

రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. ఈ రోజు హైదరాబాద్ లోని జాతీయ నేనె గింజల ఆహార పరిశోధన సంస్థలో జరిగిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు- FPO కార్యక్షేత్రంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూనె గింజలు, పప్పు దినుసుల సాగు, పంటల ప్రాసెసింగ్, మార్కెటింగ్ లో FPO లు కీలక పాత్ర పోషించాలని కోరారు. సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఫలాలు అందించడంలో కూడా FPO లు భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

(MSL)

--------------------------

**సావిత్రిబాయి-జయంతి**

సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈ రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రి బాయికి నివాళులు అర్పించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో సావిత్రిబాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి తదితరులు కూడా సావిత్రి బాయికి నివాళి అర్పించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రిబాయి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు, సమాజం కోసం ఆమె చేసిన క్రుషిని గుర్తు చేసుకుంటున్నారు. బాలికా విద్య కోసం క్రుషి చేసిన సావిత్రి బాయి జయంతిని ఇకపై ఏటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.

**(డెస్క్)**

-----------------------------

**మంత్రి సీతక్క**

కోట్లాదిమందికి విద్యను అందించిన సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయకమని మంత్రి

సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. సావిత్రిబాయి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి కారణంగా తనలాంటి వారి ఎందరికో విద్య అందిందని తెలిపారు.

**(పీఎస్)**

----------------------------------

**సావిత్రి బాయి పూలే జయంతి- పొన్నం ప్రభాకర్..**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సావిత్రి బాయి పూలే సందర్భంగా ఈరోజు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

**(సిద్దిపేట జిల్లా పీటీసి)**

---------------------------------

**సావిత్రిబాయి-సిరిసిల్ల**

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల

సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ జా , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.

**(పిటిసి, రాజన్న సిరిసిల్ల)**

--------------------------

**వరంగల్ -సావిత్రిబాయి**

సావిత్రిబాయి జయంతి సందర్భంగా, వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఆమె చిత్రపటానికి కలెక్టర్ సత్య శారద, జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.

**(వరంగల్ జిల్లా పీటీసి)**

---------------------------

**Passport**

రాష్ట్రంలో పాస్ పోర్ట్ సేవలను అందించే గరిష్ట సమయాన్ని గత 2024లో గణనీయంగా తగ్గించినట్లు ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి J స్నేహజ తెలిపారు. హైదరాబాదులో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తత్కాల్ అపాయింట్మెంట్ల కింద పాస్ పోర్టు సేవలను అందించే గరిష్ట పరిమితిని 1 నుంచి 5 రోజుల వరకు తగ్గించ గలిగినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాల

ద్వారా అందిస్తున్న అపాయింట్మెంట్ల గరిష్ట సమయాన్ని ఆరు నుంచి ఎనిమిది పని దినాలకు తగ్గించినట్లు వెల్లడించారు.

**(MSL)**

---------------------------------

**మంచిర్యాల-రోడ్డు భద్రత**

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**(పిటిసి, మంచిర్యాల జిల్లా)**

---------------------------

**నాగర్‌కర్నూల్ -పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు నాగర్‌కర్నూల్ జిల్లాలో పంచాయతీ అధికారులు ఏర్పా ట్లు ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా గతేడాది డిసెంబరు 18 నుంచి గ్రామాల్లో ఓటరు అభ్యంతరాలు స్వీకరించారు. ఇప్పటికే 464 గ్రామ పంచాయతీల్లోని 4,140 వార్డుల్లో ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి ఎన్నికలు ఎప్పుడు నిర్వహించేందుకైనా తగిన ఏర్పాట్లు

చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పంచాయతి అధికారి రాంమోహన్ రావు తెలిపారు.

**(PTC నాగర్‌కర్నూల్ జిల్లా)**

----------------------

**DGP-Sports:**

రాష్ట్ర పోలీసు విభాగంలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు, వారి సేవలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు DGP డాక్టర్ జితేందర్ చెప్పారు. పోలీసు విభాగం లో చేరిన ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారుల సేవలను సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ రోజు హైదరాబాద్ లో మొదటి పోలీసు బెటాలియన్ లో స్టైపెండరీ కాడెట్లుగా శిక్షణ ముగించుకున్న 549 మంది కానిస్టేబుళ్ల దీక్షాంత్ పెరేడ్ లో డీజీపీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ ఇప్పటికే రాష్ట్ర పోలీసు విభాగంలో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. పోలీసులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దటంలో వీరి సేవల్ని సద్వినియోగం చేసుకోనున్నట్లు చెప్పారు.

**(SoundByte-DGP)**

**(MSL)**

---------------------------

**మంచిర్యాల-పాసింగ్ ఔట్ పరేడ్**

మంచిర్యాల జిల్లా గుడిపేట 13వ బెటాలియన్ లో గత తొమ్మిది నెలలుగా శిక్షణ పొందిన 548 మంది నూతన కానిస్టేబుల్స్ ఈ రోజు పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ  మెరుగైన సమాజం కోసం అహర్నిశలు కృషి చేయాలని వారికి సూచించారు.

**(పిటిసి, మంచిర్యాల జిల్లా)**

-------------------------------------

**వాతావరణం**

రాబోయే ఐదు రోజుల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రానుని మూడు  రోజుల్లో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

**(డెస్క్)**

--------------------------------

**ఆసిఫాబాద్ -చలి**

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతకు తగ్గడంతో ఒక్కసారి చలి పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అత్యల్పంగా నిన్న తిర్యాని మండలం గిన్నెదరి, సిర్పూర్(యు) లో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తిర్యాని లో 7.9 డిగ్రీలు, కెరమెరి లో 9.3 డిగ్రీలు, దనోరా 9.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయింది. చలి తీవ్రత పెరగడంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారులు ప్రజలకు సూచించారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

-------------------------

**నాగర్‌కర్నూల్ -ఓపెస్ స్కూల్ పరీక్ష**

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈ నెల 9 నుంచి 22వ తేదీ వరకు ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు హాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు డీఈవో వెల్లడించారు.

**(PTC నాగర్‌కర్నూల్)**

-----------------------

**నల్లగొండ- ఎబివిపి ఆందోళన**

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎబివిపి నల్లగొండ జిల్లా కన్వీనర్ జయేందర్ విమర్శించారు.. గురుకులాల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎబివిపి జిల్లా శాఖ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకులాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని జయేందర్ డిమాండ్ చేశారు.

**(పిటిసి, నల్లగొండ జిల్లా)**

-------------------

**మహబూబాబాద్- ఎమ్మెల్యే**

ఇందిరమ్మ ఇల్లు అంటేనే నిరుపేదలకు ఒక భరోసా అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్. మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈలబ్ధిదారులను ఎంపిక చేసి దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

**(మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి)**

------------------

**ఆపరేషన్ స్మైల్-ఆసిఫాబాద్**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 11 పై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం జూలై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమం ద్వారా 68 మంది బాల కార్మికులను రక్షించినట్టు తెలిపారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

------------------

**సిరిసిల్ల-విప్ ఆది శ్రీనివాస్**

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**(పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా)**

-------------------------------------